సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

98490 98674

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

నూతన ఆవిష్కరణలకు టెక్ ఫెస్ట్‌లు దోహదం



సమూనాను తిలకిస్తున్న మనోజ్‌కుమార్



సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థినులు

అగనంపూడి: నూతన ఆవిష్కరణలకు టెక్‌ఫెస్ట్‌లు దోహదపడతాయని వాల్తేరు రైల్వే డివిజన్ అడిషినల్ డీఆర్‌ఎం (ఆపరేషన్) మనోజ్‌కుమార్ సాహూ అన్నారు. విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన టెక్నికల్ ఫెస్ట్‌లో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు కొత్త ఆలోచనా విధానాలను అందిపుచ్చుకోవాలని, అప్పుడే కొత్త ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల విద్యార్థుల ఏర్పాటు చేసిన సాంకేతిక ప్రదర్శనలను తిలకించి అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లా ఉపాధి శిక్షణా సంస్థ అధికారి అనిల్ టింటూ, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అధ్యాపకులు వెంకటరమణ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పంపన అర్జునరావుకు ఘన నివాళి

గాజువాక: ప్రముఖ పారిశ్రామికవేత్త, ఏవీకే ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవస్థాపకుడు పంపన అర్జునరావుకు కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఆటోనగర్‌లోని ఆయన స్వగృహం వద్ద శనివారం నిర్వహించిన సంతాపసభలో రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, విద్యా సంస్థల ప్రతినిధులు, శెట్టిబలిజ సంఘాల నాయకులు అర్జునరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, ఐలా చైర్మన్ రఘు, కార్యదర్శి చీకటి సత్యనారాయణ, కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, శెట్టిబలిజ సంఘం నాయకుడు గొడ్డు కన్నారావు, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, ఉరుకూటి అప్పారావు, బాటా శ్రీనివాస్, లెనిన్, ఎం.నిరంజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

అదుపు తప్పితే అంతే..!



నాతయ్యపాలెం పంప్ హౌస్ ఎదురుగా రోడ్డుపై ఏర్పడిన గొయ్యి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికే చాలా మంది వాహన చోదకులు ఈ గొయ్యి వల్ల ప్రమాదాల బారిన పడ్డారు. ఈ ప్రాంతంలోని ట్రాన్స్ పోర్టు కార్యాలయాలకు భారీ లారీల రాకపోకలతో మరింత ప్రమాదకరంగా మారింది. షీలానగర్ పెట్రోల్ బంక్ నుంచి అక్కిరెడ్డిపాలెం వరకు లారీల రాకపోకలతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందని పలువురు వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గుంతను పూడ్చి ప్రమాదాలు అరికట్టాలని కోరుతున్నారు. - అక్కిరెడ్డిపాలెం

గోతులు పూడ్చారు



పారిశ్రామిక ప్రాంతం ఆటోనగర్ ఆర్చ్ నుంచి బి - బ్లాక్ ప్రధాన రోడ్డులో గోతులను అధికారులు పూడ్చారు. రోడ్డు ధ్వంసం కావడంతో వాహనదారుల ఇబ్బందులపై ఇటీవల 'సాక్షి'లో ప్రచురించిన బాబోయ్ ఆటోనగర్ రోడ్లు అనే కథనంపై ఐలా ప్రతినిధులు స్పందించారు. ప్రమాదకరమైన గోతులున్న చోట కాంక్రీట్ మెటీరియల్‌తో ప్యాచ్‌వర్క్‌లు చేపట్టారు. త్వరలో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు ఐలా ప్రతినిధులు తెలిపారు. - అక్కిరెడ్డిపాలెం

సాక్షి ఎఫెక్ట్..



ధరల పెరుగుదలపై సీపీఐ ప్రచారం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీపీఐ నాయకులు

గాజువాక: నిత్యావసర సరకుల ధరలను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గాజువాక రైతు బజార్ వద్ద కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. సీపీఐ గాజువాక కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ నిత్యావసర సరకుల, కూరగాయల ధరలు పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు మూడుపూటలా భోజనం చేసే పరిస్థితి లేదన్నారు. ధరలు అదుపులోకి తెచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.అచ్యుతరావు, కె.వనజాక్షి, కె.దుర్గారావు, కృష్ణ, ఈశ్వరరావు, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఎంఆర్‌ఐ ఉత్పత్తి కేంద్రం ప్రారంభం



ఓపెన్ ఎంఆర్‌ఐ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ శ్రీభరత్

పెదగంట్యాడ: అత్యాధునిక మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీని అందించేందుకు టైమ్ మెడికల్ ఇంటర్నేషనల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖలోని మెడ్‌టెక్ జోన్‌లో ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. మెడికల్ డయాగ్నోస్టిక్ ఇమేజింగ్‌లో అగ్రగామిగా ఉన్న టైమ్ మెడికల్ ఇంటర్నేషనల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెడ్‌టెక్ జోన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన 0.35 టీపీసీఏ ఓపెన్ ఎంఆర్‌ఐ ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం రాత్రి ఆయన ప్రారంభించారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో ఓపెన్ ఎంఆర్‌ఐ వ్యవస్థ ద్వారా పిల్లలు, క్లాస్ట్రోఫోబిక్ రోగులతో పాటు సాధారణ రోగ నిర్ధారణకు నాణ్యతతో కూడిన చిత్రాలు అందించేలా ఎంఆర్‌ఐ పరికరాలను తయారు చేయనున్నారని వివరించారు. దేశీయంగా డిమాండ్‌తో పాటు అమెరికా, ఐరోపా, ఆఫ్రికా దేశాలకు ఇక్కడి నుంచి ఎంఆర్‌ఐ పరికరాలు ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ నిపుణులు తెలిపారు. కార్యక్రమంలో మెడ్‌టెక్‌జోన్‌లోని పలు సంస్థల ప్రతినిధులు, ఆరోగ్య నిపుణులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు



ఊరేగింపులో పాల్గొన్న మహిళలు



గౌరీపరమేశ్వరుల వేషధారణలో చిన్నారులు

పెదగంట్యాడ: జీవీఎంసీ 74వ వార్డు దయాల్‌నగర్‌లో గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు శనివారం ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. చిన్నారులు గౌరీ పరమేశ్వరుల వేషధారణలో ఆకట్టుకున్నారు. వరిదుబ్బును నెల్లిముక్కు పెంటమాంబ ఆలయం నుంచి నిర్వాసిత గ్రామాలైన అయ్యన్నపాలెం, నెల్లిముక్కు, మొల్లివానిపాలెం, పెదగంట్యాడ, సిద్ధేశ్వరం, దయాల్‌నగర్ వరకూ మహిళలు కోలాటం,తప్పిటగుళ్లు, మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం గౌరీ భవన్ వద్ద అమ్మవార్లను ప్రతిష్ఠించారు. పెద్ద సంఖ్యలో అమ్మవార్లకు పూజలు చేశారు. వచ్చే నెల 1న పెద్ద పండగ చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు.

గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలకు ఏర్పాట్లు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డు హరిజనజగ్గయ్యపాలెంలో ఈ నెల 28 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. శనివారం ఉత్సవాల కరపత్రాన్ని గ్రామంలోని రామాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహా ధర్నా విజయవంతం చేయండి



దీక్షా శిబిరంలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

అగనంపూడి: విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈనెల 28న నిర్వహించతలపెట్టిన మహా ధర్నాను విజయంతం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యత్నాలకు నిరసనగా ఉక్కు పరిరక్షణ కమిటీ కూర్మన్నపాలెంలో చేపట్టిన 1353వ రోజు రిలే దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. కార్మికులను రకరకాలుగా తగ్గించుకుంటూ బడాబాబులకు కర్మాగారాన్ని దోచిపెట్టడమే లక్ష్యంగా కేంద్రం పావులు కదుపుతుందని ఆరోపించారు. వీటిని పోరాటాల ద్వారానే అడ్డుకోవాల్సి ఉందన్నారు. కేంద్రం ఆగడాలను అడ్డుకోడానికి 28వ తేదీన ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద చేపట్టనున్న మహాధర్నాలో కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మసేన్‌రావు, రామకృష్ణ, దేముడు, మిశ్ర, సీతారామరాజు, భాస్కరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాస్ట్‌ఫర్నేస్ సందర్శన

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఐఎన్‌టీయూసీ బృందం శనివారం గోదావరి బ్లాస్ట్‌ఫర్నేస్‌ను సందర్శించింది. ఆరు నెలలుగా నిలిచిపోయిన ఈ బ్లాస్ట్‌ఫర్నేస్‌ను పునః ప్రారంభించడానికి యాజమాన్యం సన్నాహాలు చేస్తోంది. ఇందుకు సంబంధించి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో యూనియన్ ప్రధానకార్యదర్శి మంత్రి రాజశేఖర్ నేతృత్వంలో నాయకులు బ్లాస్ట్‌ఫర్నేస్-1లో కార్మికులను, అధికారులను కలిసి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగాధిపతి నాగ్‌ను కలిసి ఫర్నేస్ ప్రారంభ వివరాలపై చర్చించారు. ఫర్నేస్ నిరంతరం నడిచేలా అవసరమైన రా మెటీరియల్ సిద్ధం చేయాలని కోరారు. తమ యూనియన్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గొందేశి ప్రభాకరరెడ్డి, ఎస్.ఎ. నాయుడు, పోలీసు నాయుడు, పి.వి. నగేష్, పాల అప్పలరెడ్డి, సత్యరావు, గోవిందరాజులు, రమణ సుబ్బారావు, వంశీ, దేముడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తీరు దుర్మార్గం



ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కరెంట్ చార్జీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షుడు జె. అయోధ్య రామ్, ప్రధానకార్యదర్శి యు. రామస్వామి డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు కరెంటు చార్జీలు ఆర్నెల్ల పాటు వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. అదిపట్టించుకోకుండా విద్యుత్ బిల్లులు చెల్లించకపోతే సరఫరా నిలిపి వేస్తామని నోటీసు జారీ చేయడం దుర్మార్గమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంట్‌కు ట్యాక్స్ హాలిడే ఇవ్వాలన్నారు. రెండో బ్లాస్ట్‌ఫర్నేస్ ప్రారంభిస్తామని చెబుతున్న యాజమాన్యం అందుకు అవసరమైన ముడి సరకులు సమకూర్చాలన్నారు. సమావేశంలో శ్రీనివాసరాజు, నీలకంఠం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు కార్మికులకు వేతనాలు చెల్లించాలి



ఉక్కు ట్రాఫిక్ విభాగాధిపతికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని స్టీల్‌ప్లాంట్ సీఐటీయూ నాయకులు కోరారు. వేతనాల కోసం సీఐటీయూ నాయకులు అన్ని విభాగాధిపతులకు శనివారం వినతిపత్రాలు అందజేశారు. ఈనెల కేవలం 50 శాతం జీతం మాత్రమే చెల్లించారన్నారు. 26వ తేదీ వచ్చినా ఇప్పటి వరకు మిగిలిన జీతం చెల్లించలేదన్నారు. జీఎస్టీ, కరెంటు చార్జీలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్న యాజమాన్యం జీతాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగుల జీతం నుంచి రికవరీ చేసిన సొమ్మును సైతం ఆయా ఖాతాలకు చెల్లించకపోవడం చట్ట వ్యతిరేకమన్నారు. యూనియన్ ప్రధానకార్యదర్శి యు. రామస్వామితో పాటు ఆయా విభాగాల కమిటీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా దేవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



దేవన్‌రెడ్డితో కేక్ కట్ చేయిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: వైఎస్సార్ సీపీ గాజువాక పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పెదగంట్యాడ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దేవన్‌రెడ్డితో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎండీ గౌస్, ధర్మాల శ్రీనివాస్, ఈశ్వరరావు, రెడ్డి జగన్నాథం, దుబాయ్‌బాషా, ఇర్ఫాన్, లుక్మాన్, మోతీ, షాహిద్, రమణరెడ్డి పాల్గొన్నారు.

అగనంపూడి: వైఎస్సార్‌సీపీ గాజువాక అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో 87వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు వడ్లపూడి పీహెచ్‌సీలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చొద్దు



పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

అగనంపూడి: భాషాప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యుడైన పొట్టి శ్రీరాములు పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన తెలుగు విశ్వ విద్యాలయం పేరును తెలంగాణ ప్రభుత్వం మార్చాలని చూడడం తగదని, ప్రతిపాదనను విరమించుకోవాలని అగనంపూడికి చెందిన ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడేవారిని కలుపుకొని ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైందంటే దానికి మూలకారణం పొట్టి శ్రీరాములే అన్నారు. అటువంటి అమరజీవి పేరును తొలగించాలని ప్రతిపాదన చేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో బి.సత్యనారాయణ, చందు రమేష్, సత్యారావు, కనకరావు, శంకరరావు పాల్గొన్నారు.

డీఈవోను కలిసిన జిప్సా నాయకులు



డీఈవో ప్రేమ్ కుమార్‌కు పుష్ప గుచ్ఛాలు అందజేస్తున్న జిప్సా నాయకులు

గాజువాక: జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎస్.ప్రేమ్‌కుమార్‌ను గాజువాక ప్రాంత ప్రైవేట్ పాఠశాలల సంఘం (జిప్సా) ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం డిప్యూటీ డీఈవో ఎం.రవీంద్రబాబును కూడా వారు కలిసి అభినందనలు తెలిపారు. విద్యాశాఖాధికారులను కలిసిన వారిలో జిప్సా గౌరవాధ్యక్షుడు పాలవలస భాస్కరరావు, అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు, కోశాధికారులు ఎం.బాబూరావు, ప్రతినిధులు పి.వాసుదేవరావు, ఎం.సత్యనారాయణ, డి.ప్రసాదరావు, గిరి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.